

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 262 శనివారం 24 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

బంగ్లాదేశ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు..
శిక్ష పూర్తయినా విడుదలలో జాప్యం

బంగ్లాదేశ్ జైళ్లలో 400 మందికి పైగా విదేశీ ఖైదీలు
వీరిలో నగానికి పైగా భారతీయులే.. మొత్తం 238 మంది
శిక్ష పూర్తయినా 168 మంది విడుదల కాలేదని మీడియా కథనం
గుర్తింపు వివరాలు సరిగా లేవంటున్న భారత రాయబార కార్యాలయం

2



కిమ్ జాంగ్ ఉన్ మరణించారన్న వార్తలు అవాస్తవమని దక్షిణ కొరియా స్పష్టం

పార్లమెంటరీ కమిటీకి వివరాలు అందించిన జాతీయ గూఢచార సంస్థ
వదంతులు వ్యాపించిన తర్వాత కూతురితో కలిసి కనిపించిన కిమ్
దక్షిణ కొరియాపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కిమ్ సోదరి యో జోంగ్
సరిహద్దుల్లో సైనిక నిర్మాణాలను ముమ్మరం చేసిన ఉత్తర కొరియా

2



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు



2

హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన
నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటు
సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని సీఎం వెల్లడి

దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎన్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.



2

హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్'
సరఫరాకు జలమండలి సన్నాహాలు

కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన
నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన
నీటి నాణ్యత, సరఫరా పై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు



2

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్



తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానిం చారు. డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలంగాణలో ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ ఏర్పాట్ల పై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షా సమావేశం – మిగతా2లో

దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య



రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

2

'ఫెయిల్డ్ ప్రొడక్ట్' అంటూ రాహుల్ పై మోదీ చేసిన వ్యాఖ్యలకు శశిథరూర్ గట్టి కౌంటర్



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ చేసిన 'ఫెయిల్డ్ ప్రొడక్ట్' వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ వాస్తవానికి రాహుల్ గాంధీపైనే పూర్తి దృష్టి సారించిందని, అందుకే ఆయన్ను ఒక విలన్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారని, ఈ విషయాన్ని గమనించి బీజేపీ – మిగతా2లో

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయాన్ని పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు. ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు.

హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు

హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరుల పై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు 'తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి' (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు. ప్రస్తుతం కోకాపేటలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన జరుగుతోందని, త్వరలోనే దీని ఏర్పాటు, సరఫరా సామర్థ్యం వంటి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. డిసెంబర్ 11వ తేదీ నుంచి 22వ తేదీ వరకు తెలంగాణలో ఖేలో ఇండియా పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి వాకిటి శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఖేలో ఇండియా నిర్వహణను తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వెల్లడించారు.

గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తాం..

గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. 27 క్రీడాంశాల్లో ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపిక చేస్తామని వివరించారు. ఈ ఎంపిక ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోషకాహారం అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని మార్గనిర్దేశం చేశారు. స్టేడియాలు, క్రీడా పరికరాలు, మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. క్రీడాకారులకు వైద్య సహాయం, వసతి, రవాణా సదుపాయాలు కల్పించాలని దిశానిర్దేశం చేశారు. దేశానికే ఆదర్శంగా ఖేలో ఇండియా పోటీల నిర్వహణ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

'ఫెయిల్డ్ ప్రొడక్ట్' అంటూ రాహుల్‌పై మోదీ చేసిన వ్యాఖ్యలకు శశిథరూర్ గట్టి కౌంటర్

రాహుల్ గాంధీ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారని, ఈ విషయాన్ని గమనించి బీజేపీ అప్రమత్తంగా ఉండాలని శశిథరూర్ సూచించారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఒక సదస్సులో శశిథరూర్ మాట్లాడుతూ, "గత కొన్ని నెలలుగా రాహుల్ గాంధీ ముఖ్యంగా యువ ఓటర్లలో గొప్ప ఉత్సాహాన్ని నింపారు. ఈ వాస్తవాన్ని బీజేపీ గుర్తించి మేల్కొంటే మంచిది. నిజానికి, బీజేపీ రాహుల్‌పైనే అమితమైన శ్రద్ధ చూపుతోందని, అందుకే ఆయన్ను ఒక ప్రతినాయకుడిగా చూపించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోందని నేను భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. అంతకు ముందు గురువారం ఇదే వేదికపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన 'ఫెయిల్డ్ ప్రొడక్ట్'ని పదేపదే ప్రయోగించే క్రమంలో దేశాన్ని పణంగా పెడుతోందని విమర్శించారు."శ్రీహరికోట నుంచి కూడా ఏడాదిలో ఇన్ని ప్రయోగాలు జరగవేమో కానీ,కాంగ్రెస్ మాత్రం తమ నేతను 'రీ-లాంచ్' చేసేందు కు అంతకంటే ఎక్కువసార్లు విఫలయత్నం చేస్తుంది" అంటూ పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రధాని చేసిన ఈ ఆరోపణలను శశిథరూర్ తిప్పికొట్టారు. నెహ్రూ-గాంధీ కుటుంబం కాంగ్రెస్‌కు భారంగా మారిందన్న మోదీ వ్యాఖ్యలతో ఆయన ఏకీభవించలేదు. కాంగ్రెస్‌లో అపారమైన అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని, దానికి తానే ఒక ఉదాహరణ అని శశిథరూర్ వెల్లడిం చారు. "నేను కొన్ని సందర్భాల్లో పార్టీ నిర్ణయాలకు భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటికీ పార్టీలోనే కొనసాగుతున్నాను. పార్టీ నాకు పార్లమెంటరీ కమిటీకి అధ్యక్షత వహించే అవకాశంతో పాటు ఎన్నికల ప్రచార బాధ్యతలను కూడా అప్పగించింది. నేను భిన్నమైన అభిప్రాయాన్ని చెప్పినంత మాత్రాన నన్ను పార్టీ వ్యతిరేకిగా చూడరు" అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను ఇతరులను ఎదగనీయని 'పరాన్నజీవి'గా అభివర్ణిస్తూ ప్రధాని చేసిన విమర్శలపై కూడా శశిథరూర్ స్పందించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించ కూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

కిమ్ జాంగ్ ఉన్ మరణించారన్న వార్తలు అవాస్తవమని దక్షిణ కొరియా స్పష్టం

కిమ్ తీవ్ర అనారోగ్యంతో కోమాలోకి వెళ్లి మరణించారంటూ వ్యాపించిన వార్తలన్నీ అవాస్తవాలని దక్షిణ కొరియా జాతీయ గూఢచార సంస్థ తేల్చి చెప్పింది. ఈ మేరకు పార్లమెంటరీ ఇంటెలిజెన్స్ కమిటీతో జరిగిన రహస్య సమావేశంలో ఎన్ఐఎస్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు సమావేశంలో పాల్గొన్న సభ్యులు తెలిపారు. కిమ్ జాంగ్ ఉన్ తీవ్రమైన బ్రెయిన్ హెమరేజ్‌కు గురయ్యారని, కోమాలోకి వెళ్లారని, చివరకు మరణించారంటూ విదేశీ సోషల్ మీడియాలో పుకార్లు వేగంగా వ్యాపించాయి. కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా ఈ వార్తలను ప్రసారం చేశాయి. అయితే, ఈ ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ఈ వదంతులపై ఉత్తర కొరియా ప్రభుత్వ మీడియా నేరుగా స్పందించనప్పటికీ, వాటికి చెక్ పెడుతూ కిమ్‌కు సంబంధించిన ఫోటోలను విడుదల చేసింది. ప్యాంగ్యాంగ్‌లో జరిగిన వస్త్ర, పాదరక్షల ప్రదర్శనలో కిమ్ తన కుమార్తె జు ఏతో కలిసి పాల్గొన్నారని, ఆ ఫోటోలను మంగళవారం ప్రచురించింది. గత నెలలో కూడా ఎన్ఐఎస్ కిమ్ ఆరోగ్యంపై నివేదిక ఇచ్చింది. కిమ్ 140 కిలోలకు పైగా బరువుతో తీవ్రమైన ఊబకాయంతో బాధపడుతున్నారని, దీనివల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉందని, అయితే ప్రస్తుతం ఆయనకు గుర్తించదగిన ఆరోగ్య సమస్యలేవీ లేవని తెలిపింది. ఆయన చురుగ్గా కదులుతున్నారని, ఓ నౌకను తనిఖీ చేసేటప్పుడు మెట్లు కూడా వేగంగా ఎక్కారని గుర్తు చేసింది. ఆయన ఆరోగ్యాన్ని ప్రత్యేక వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించింది. ఇదే సమావేశంలో కిమ్ సోదరి, వర్కర్స్ పార్టీ సీనియర్ అధికారి కిమ్ యో జోంగ్ కార్యకలాపాలపై కూడా ఎన్ఐఎస్ నివేదిక ఇచ్చింది. దక్షిణ కొరియా సరిహద్దు వెంబడి జరుగుతున్న సైనిక నిర్మాణాలను ఆమె రక్షణ శాఖ సలహాదారు పాక్ జోంగ్ చోన్‌తో కలిసి పరిశీలించినట్లు తెలిపింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు "రెండు శత్రు దేశాల" వంటివని కిమ్ ప్రకటించిన నేపథ్యంలో, ఏప్రిల్ 2024 నుంచి ఉత్తర కొరియా తమ సరిహద్దులను బలోపేతం చేసుకుంటోంది.

బంగ్లాదేశ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు.. శిక్ష పూర్తయినా విడుదలలో జాప్యం

శిక్షాకాలం పూర్తయినప్పటికీ, గణనీయమైన సంఖ్యలో భారతీయులు ఇంకా జైళ్లలోనే మగ్గుతుండటం ఆందోళన కలిగిస్తోంది. బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది డైలీ స్టార్' కథనం ప్రకారం, ఆ దేశంలోని వివిధ జైళ్లలో మొత్తం 238 మంది భారతీయ ఖైదీలు ఉన్నారు. వీరిలో 168 మంది ఇప్పటికే తమ శిక్షాకాలాన్ని పూర్తి చేసుకున్నప్పటికీ, స్వదేశానికి పంపే ప్రక్రియలో జాప్యం కారణంగా వారు ఇంకా నిర్బంధంలోనే కొనసాగుతున్నారు. అయితే, ఈ గణాంకాలపై ఢాకాలోని భారత హైకమిషన్ భిన్నమైన వివరణ ఇచ్చింది. శిక్షాకాలం ముగిసి, స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ధ్రువీకరించబడిన భారతీయుల సంఖ్య కేవలం 25 మాత్రమేనని హైకమిషన్‌లోని కాన్సులర్ వింగ్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ మొత్తం 121 మంది ఖైదీల జాబితాను పంపినప్పటికీ, అందులోని పలువురి వ్యక్తిగత వివరాలు అసంపూర్ణంగా ఉండటంతో జాతీయతను నిర్ధారించడం సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. సదరు ఖైదీలను కలిసేందుకు అనుమతి కోరామని, బంగ్లా విదేశాంగ శాఖ స్పందన కోసం వేచి చూస్తున్నామని ఆయన వివరించారు. భారతీయుల తర్వాత మయన్మార్‌కు చెందిన వారు 133 మందితో రెండో స్థానంలో ఉన్నారు. వీరితో పాటు నైజీరియాకు చెందిన ఆరుగురు, పాకిస్థాన్, మలేషియా దేశాలకు చెందిన వారు ముగ్గురు చొప్పున బంగ్లా జైళ్లలో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విదేశీ ఖైదీలను ప్రత్యేక సెల్‌లలో ఉంచి, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

సంపాదకీయం

భారత టెలికాంపై బడా గుత్తాధిపత్యం!



స్టార్‌లింక్ వివాదం నుంచి 2జీ కుంభకోణం వరకు, స్పెక్ట్రమ్ కేటాయింపుల నుంచి ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ ఎదుర్కొంటున్న సవాళ్ల వరకు టెలికాం రంగాన్ని వెంటాడుతున్న అసలు ప్రశ్న ఒక్కటే. ప్రజల సంపదపై హక్కు ఎవరిది? ప్రభుత్వ విధానాలను నిర్ణయించేది ప్రజా ప్రయోజనమా? కార్పొరేట్ ప్రయోజనమా?ఒకప్పుడు టెలిఫోన్ కనెక్షన్ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన దేశం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద టెలికాం మార్కెట్లలో ఒకటిగా ఎదిగింది. కోట్లాది మంది చేతుల్లో స్మార్ట్ ఫోన్లు, జీవితంలో భాగమైన ఇంటర్నెట్, డిజిటల్ చెల్లింపుల నుంచి విద్య, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ సేవల వరకు విస్తరించిన టెలికాం వ్యవస్థ... ఇవన్నీ సాంకేతిక అభివృద్ధికి నిదర్శనాలు. కానీ ఈ విస్తరణ వెనుక స్పెక్ట్రమ్ కేటాయింపుల వివాదాలు, లైసెన్స్ ఫీజుల లెక్కలపై ఆరోపణలు, రాజకీయ అవినీతి కేసులు, ప్రభుత్వ రంగ సంస్థ ఎదుర్కొంటున్న సవాళు కూడా ఉన్నాయి. మార్కెట్ కొద్దిమంది ప్రైవేట్ దిగ్గజాల చేతుల్లోకి కేంద్రీకృతమవుతున్నవేళ, స్టార్‌లింక్ ప్రవేశం స్పెక్ట్రమ్ కేటాయింపులు, ప్రభుత్వ ఆదాయ రక్షణ, జాతీయ భద్రత, సమాన పోటీపై కీలక ప్రశ్నలను ముందుకు తెచ్చింది.భారత టెలికాం రంగంలో ఎలన్‌మస్క్ 'స్టార్‌లింక్' ప్రవేశం కేవలం జియో, ఎయిర్‌టెల్ వంటి దిగ్గజాలతో నయా ఆధిపత్య పోరు మాత్రమే కాదు. పరిమిత సహజ వనరు అయిన రేడియో స్పెక్ట్రమ్ కేటాయింపులపై పారదర్శకతను కోరే మౌలిక పరీక్ష. స్పెక్ట్రమ్ అనేది ఏ ఒక్కరి వ్యాపార ఆస్తి కాదు, అది దేశ ప్రజా వనరు. ప్రభుత్వ రాబడి, వినియోగదారుల ప్రయోజనాలు, సమాన పోటీ వాతావరణం జాతీయ భద్రతలకు ఏ మాత్రం భంగం కలగకుండా, అనుమతుల ప్రక్రియలో ఏ సంస్థకూ కొమ్ముకాయకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలి. 1999 నాటి లైసెన్స్ ఫీజు సవరణ మొదలు వైర్‌లెస్ ఇన్ లోకల్ లూప్ దుర్వినియోగం, రూ.1,300 కోట్ల డైవర్షన్ కుంభకోణాలు, విదేశీ పెట్టుబడుల ఉల్లంఘనలు, 122 లైసెన్సుల రద్దుకు దారితీసిన 2జీ స్కామ్ వరకు టెలికాం చరిత్రంతా కార్పొరేట్ శక్తులకు పాలకులు మోకరిల్లిన నగ్న సత్యమే. ఒకవైపు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌ల రెక్కలు విరుస్తూ మంత్రులే జైలుపాలయ్యేంతగా అవినీతి వేర్లు లోతుగా పాతుకుపోగా, 2014లో 'కుంభకోణ రహిత' నినాదంతో వచ్చిన బీజేపీ ప్రభుత్వం సైతం పాత ఉదార విధానాలనే కొనసాగిస్తోంది. ప్రభుత్వాలు మారుతున్నా లక్షల కోట్ల విలువైన ప్రజా వనరులను కొద్దిమంది ప్రైవేట్ వ్యక్తుల స్వార్థానికి తాకట్టు పెట్టే వ్యవస్థీకృత దోపిడీ ఇప్పటికీ నిరంతరాయంగా కొనసాగుతుండటమే అత్యంత విచారకరం.సహజ వనరులు, ప్రజా మౌలిక సదుపాయాల ఆధారంగా వేల కోట్లు ఆర్జించే ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రతి పైసానూ సక్రమంగా లెక్కచెప్పాల్సిందే. 2019 నాటి ఏజీఆర్ వివాదంలో సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లుగా ప్రభుత్వ రాబడి వసూలు ఎంత కీలకమో, అసలు విధానపరమైన లోపాలే తలెత్తకుండా ఆరంభం నుంచే పారదర్శక నియమాలు అమలు చేయడం అంతకంటే ముఖ్యం. లాయర్లు, ఆర్థిక సలహాదారుల బలంతో కార్పొరేట్ దిగ్గజాలు రహస్య ఒత్తిళ్లతో విధానాలను తమకు అనుకూలంగా మలచుకోవడం ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారగా.. 2016లో మొబైల్ రంగంలో మొదలైన తీవ్రమైన ధరల పోటీకి చిన్న కంపెనీలు కనుమరుగై మార్కెట్ కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవ్వడం, దానికితోడు దేశవ్యాప్తంగా సామాన్యులకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్‌ను కావాలనే బలహీనపరచడం పాలకుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. నేడు స్టార్‌లింక్ ప్రవేశ వివాదంలోనైనా ఎవరి స్వార్థ ఆరోపణలకో, కార్పొరేట్ లాబీయింగ్‌కో లొంగకుండా, ప్రజా ప్రయోజనాలే పరమావధిగా నియంత్రణ సంస్థలు తీసుకునే ప్రతి నిర్ణయాన్నీ నిష్పక్షపాతంగా ప్రజల ముందు ఉంచాలి. ప్రారంభంలో చౌకైన డేటా పేరుతో పోటీదారులను మార్కెట్ నుంచి తరిమేసి, ఆపై గుత్తాధిపత్యంతో ధరలు పెంచే కార్పొరేట్ వ్యూహాలకు అడ్డుకట్ట వేస్తూ.. సేవల నాణ్యత, డేటా భద్రత, ప్రభుత్వానికి రావాల్సిన రాబడి మధ్య సరైన సమతుల్యత సాధించినప్పుడే టెలికాం రంగం నిజమైన ప్రజా సంక్షేమంగా మారుతుంది. ఇదే క్రమంలో, స్టార్‌లింక్ అయినా సరే విదేశీ సంస్థ అనే నెపంతో అన్యాయంగా అడ్డుకోవడం ఎంత తప్పో, అత్యాధునిక సాంకేతిక పేరుతో ప్రత్యేక మినహాయింపులు ఇవ్వడమూ అంతే నేరం. కాబట్టి దేశీయ, విదేశీ కంపెనీలన్నింటికీ ఒకే పారదర్శక నిబంధనలు, సమాన అవకాశాలు వర్తింపజేస్తూ, పాలకుల నిర్ణయాలు కార్పొరేట్ల కనుసన్నల్లో కాక ప్రజా ప్రయోజనాల గీటురాయిపైనే రూపుదిద్దుకోవాలి.

రంగారెడ్డి జిల్లాకు ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేయాలి-పానుగంటి పర్వతాలు



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 23ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

జిల్లాలో లక్షలాది మంది కార్మికులు,సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పనిచేస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో మల్టీ సూపర్ స్పెషాలిటీ పడకలతో కూడిన ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్,జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్దతి లక్ష్మణ్,జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజుతో కలిసి ఈఎస్ఐ డైరెక్టర్ ప్రియరంజన్ సిన్హాను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ..షాద్‌నగర్ నుంచి కాటేదాన్ వరకు, మహేశ్వరం నుంచి చేవెళ్ల వరకు విస్తరించి ఉన్న పారిశ్రామిక ప్రాంతాల్లో వేలాది పరిశ్రమలు ఉన్నాయని,వాటిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, అంతర్జాతీయ విమానాశ్రయంలో పనిచేసే సిబ్బంది, ఫ్యూచర్ సిటీ నిర్మాణ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ,ఈ ప్రాంతంలో పూర్తిస్థాయి ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు.కార్మికులు అనారోగ్యానికి గురైతే చికిత్స కోసం సనత్‌నగర్ లేదా నాచారం ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని,దీనివల్ల ప్రయాణ సమయంతో పాటు ఒకరోజు వేతనాన్ని కూడా కోల్పోవాల్సి వస్తోందని వివరించారు.హైదరాబాద్‌కు సమీపంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగారెడ్డి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం బాధాకరమన్నారు.ఆసుపత్రి మంజూరయ్యే వరకు కార్మికుల తరఫున ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని, ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పానుగంటి పర్వతాలు స్పష్టం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ మాట్లాడుతూ.. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం గతంలో పలు మార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధి కారులను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ ఆశించిన స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమతో ప్రభుత్వాలకు భారీ ఆదాయం సమ కూరుతు న్నప్పటికీ, వారికి మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ఆసుపత్రి మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు.రంగారెడ్డి జిల్లాకు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.

ఉమ్మడి జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ ను సన్మానించిన మాజీ కౌన్సిలర్ సాబెర్ అలీ

కోరుట్ల, అక్టోబర్ 23 తెహెల్కా న్యూస్:-

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా నియామకం పొందిన సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను, ఎంఐఎం మాజీ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ సాబెర్ అలీ, కరీంనగర్ దారుస్సలాంలో ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాబెర్ అలీ మాట్లాడుతూ..గులాం అహ్మద్ హుస్సేన్ కు, జగిత్యాల జిల్లా బాధ్యతలు కూడా అప్పగించాలని, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ కి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నగర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంఐఎం పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు గులాం అహ్మద్ అలుపెరుగకుండా అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మైనారిటీ ప్రజల సమస్యలను పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకేళ్తూ, వాటి పరిష్కారానికి అనునిత్యం, రాత్రి పగలు తేడా లేకుండా సేవలు అందించారని చెప్పారు. యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం, మైనారిటీ వర్గాల సంక్షేమానికి పాటుపడటం, అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కొససాగించడం అయన ప్రత్యేకతలని అన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, ముస్లిం సమాజ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న గులాం అహ్మద్ కు, అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రమోషన్ ఇచ్చి మూడు జిల్లాల అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం సంతోషకరమని పేర్కొన్నారు. గులాం అహ్మద్ భవిష్యత్తులో అయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జాకీర్ అలీ, మాజ్ మజహర్ సులేమాన్, చాంద్ పాషా, జహీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



విషం చిమ్ముతున్న చెత్త కొండ!

-గంటకు ఆరు టన్నుల మిథేన్ గాల్లోకి జవహర్ నగర్ చుట్టూ గాలి, నీరు కలుషితం హైదరాబాద్ వ్యర్థాలతో స్థానికుల ఆరోగ్యంపై ఆందోళన



తెహెల్కా న్యూస్(అక్టోబర్ 23) హైదరాబాద్ :

హైదరాబాద్ నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. జనాభా పెరుగుతున్న కొద్దీ చెత్త ఉత్పత్తి కూడా భారీగా పెరుగుతోంది. అయితే ఆ వ్యర్థాల నిర్వహణకు తగిన ప్రత్యామ్నాయాలు అందుబాటులోకి రాకపోవడంతో జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుపైనే అధిక భారం పడుతోంది. నగరంలో సేకరించే చెత్తను అక్కడికి తరలిస్తుండటంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసనతో పాటు గాలిలో కలుస్తున్న హానికర వాయువులు తమ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, మల్కాజిగిరి నగరపాలక సంస్థ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి డంపింగ్‌యార్డు సమీపంలోని నివాస ప్రాంతాలను సందర్శించారు. అయినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా డంపింగ్‌యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ వాయువు పరిసర ప్రాంతాల్లో ఎంత మేరకు వ్యాపిస్తోంది? దాని ప్రభావం ఎంతవరకు ఉంది? అనే అంశాలపై సమగ్ర అధ్యయనం జరగాల్సిన అవసరం ఉంది.

-ప్రత్యామ్నాయ కేంద్రాల ప్రతిపాదనలు ఎక్కడ?

జవహర్‌నగర్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు గతంలో నగరానికి వేర్వేరు దిశల్లో ఆధునిక వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలోని ప్యారానగర్, దుండిగల్‌తో పాటు రంగారెడ్డి జిల్లాలోని ఖానాపూర్, యాచారం ప్రాంతాల్లో భూముల సర్వే కూడా చేపట్టారు. అయితే స్థానికుల అభ్యంతరాలు, ఆందోళనలతో ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. మరోవైపు జవహర్‌నగర్‌లో రెండు, దుండిగల్‌లో ఒకటి చొప్పున చెత్త నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసే కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా రోజుకు సుమారు 2,500 టన్నుల వ్యర్థాలను వినియోగిస్తున్నప్పటికీ, మొత్తం చెత్త పరిమాణంతో పోలిస్తే ఈ సామర్థ్యం సరిపోవడం లేదు. గతంలో రోజుకు సుమారు 7,500 టన్నులుగా ఉన్న నగర చెత్త ఇప్పుడు 10,500 టన్నులకు చేరింది. దీంతో డంపింగ్‌యార్డుపై ఒత్తిడి మరింత పెరిగింది. రంగారెడ్డి జిల్లా సిద్ధాపూర్‌లో అత్యాధునిక రీసైక్లింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చేసిన ప్రకటన కూడా కార్యరూపం దాల్చలేదు. కొత్త కేంద్రాల ఏర్పాటు, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది.

-మీథేన్ ఉద్గారాలపై తీవ్ర ఆందోళన

సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అథారిటీ (సీఎఫ్ఏ) గణాంకాల ప్రకారం, ప్రపంచంలో అధికంగా మీథేన్ విడుదలయ్యే ప్రాంతాల్లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నాలుగో స్థానంలో ఉన్నట్లు పేర్కొంటున్నారు. ఇక్కడి నుంచి గంటకు సుమారు 5.9 టన్నుల మీథేన్ గాలిలోకి విడుదలవుతున్నట్లు అంచనా. ఈ ఉద్గారాల ప్రభావాన్ని 12 లక్షల కార్లు విడుదల చేసే కాలుష్యంతో పోల్చారు. మీథేన్ వాతావరణాన్ని వేడెక్కించే శక్తి పరంగా కార్బన్ డయాక్సైడ్ కంటే చాలా ప్రభావవంతమైన వాయువు. అందువల్ల వ్యర్థాల నుంచి వెలువడే ఈ వాయువుల నియంత్రణ పర్యావరణ పరిరక్షణలో కీలకమైన అంశం. జవహర్‌నగర్ పరిసర ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని గాలి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం, మీథేన్ ఉద్గారాలపై స్వతంత్ర అధ్యయనం నిర్వహించడం, కొత్త వ్యర్థాల నిర్వహణ కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకురావడం అత్యవసరం. హైదరాబాద్ చెత్త సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. నగరానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, వ్యర్థాల భారాన్ని మోస్తున్న జవహర్‌నగర్ ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల పరిరక్షణకు అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలి.

వడ్డేపల్లి రాజేశ్వరరావు సహకారంతో శక్తి నగర్‌లో మట్టి రోడ్డు నిర్మాణం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 23

15 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న రహదారికి తాత్కాలిక పరిష్కారం. ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని శక్తి నగర్‌లో వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ వద్ద గత 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న రహదారి సమస్యకు ఎట్టకేలకు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు చొరవతో తాత్కాలిక పరిష్కారం లభించింది. గత వారం రోజుల క్రితం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు శ్రీ తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న సమస్యలను తొలగించేందుకు కృషి చేసి స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తనవంతు పూర్తి సహకారం అందించారు. ఈ నేపథ్యంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నూతనంగా నిర్మించిన మట్టి రోడ్డును ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణం కొంత ఉపశమనం కలిగించింది. రోడ్డు ప్రారంభంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా తమ పూర్తి సహకారం అందిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు కి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత. గత 15 సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేక స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణానికి సహకరించి. ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశామని తెలియజేస్తూ. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని. శక్తి నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని" రోడ్డు నిర్మాణంలో డివిజన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మరియు మిగతా నాయకుల కృషిని వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందిస్తూ, రాబోయే రోజుల్లో కూకట్ పల్లిలో కాషాయ జెండా ఎగరేస్తామని వడ్డేపల్లి రాజేశ్వరరావు



పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ మహిళా మోర్చా నాయకులు విజయ భవాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్,బిజెపి సీనియర్ నాయకులు తూము శైలేష్, ఐలయ్య, జీవన్, శేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, ఈ. సాయి మరియు స్థానిక డివిజన్ నాయకులు రాజేందర్ గౌడ్ (బబ్లు), మనోజ్, శ్రీనివాస్ చారి, కృష్ణ యాదవ్, చక్రవర్తి వంశీ నేత కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిగ్ టీవీ ప్రసాద్ కుమార్తెల వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్, ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 23

కూకట్‌పల్లిలోని ఇతిహాస్ రెస్టారెంట్ వేద ఫంక్షన్ హాల్‌లో మీడియా మిత్రుడు బిగ్ టీవీ ప్రసాద్ ఇద్దరు కుమార్తెల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్ద కుమార్తె లంగా వోణీ ఫంక్షన్, రెండవ కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ వేడుకలకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తో పాటు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ గాంధీ హాజరై చిన్నారులను ఆశీర్వది ంచారు. బిగ్ టీవీ ప్రసాద్ కి, వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని, వారి



జీవితాలు ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు. ప్రసాద్ కుటుంబంలో ఎల్లప్పుడూ సంతోషాలు వెల్లివిరియ ాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రుడు హరి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ గౌడ్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణ, రవి, కళ్యాణ్, వాసు, పిడికిడి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున లాడ్జి సెంటర్ నుండి అనంతగిరి రోడ్డుకు ఎప్పుడు మోక్షం?

-సమస్య తీవ్రంగా ఉన్న వీధి వదిలి ఊరి బయట పనులు ప్రారంభం...

-విస్తరణ ఎంత నేటి కి మార్కింగ్ పెట్టని అధికారులు..

-మంత్రులు శిలా ఫలకాలు వేసి నెలలు గడుస్తున్న ప్రారంభం కాని పనులు

కోదాడ: అక్టోబర్23 (తెహెల్కా న్యూస్)

పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి వైపు మసీదు వరకు ఉన్న ప్రధాన రహదారి ఒకటి. కోదాడ పట్టణం అభివృద్ధి చెందిన నాటి నుంచి ఈ రహదారి పై పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమయ్యే, ముగిసే సమయాల్లో వాహనాలు, విద్యార్థులు, పాదచారులతో కిక్కిరిసిపోతుంది. రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు స్థానిక ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశించారు. నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి అనంతగిరి వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు కావడం తోపాటు శిలాఫలకాలు ఏర్పాటు చేసి మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన కూడా నిర్వహించారు. అయితే రోడ్డు విస్తరణ పనులు అత్యంత అవసరమైన రద్దీ ప్రాంతం నుంచి కాకుండా పట్టణ శివారులోని ట్రాఫిక్ సమస్య అంతగా లేని ప్రాంతం నుంచి ప్రారంభించడం విమర్శలకు దారితీస్తోంది. పుండు ఒక చోట అయితే మందు మరోచోట పూసినట్లు.. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్న నాగార్జున లాడ్జి సెంటర్--మసీదు ప్రాంతంలో పనులు చేపట్టకుండా, సమస్య లేని ప్రాంతం నుంచి పనులు ప్రారంభించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముందుగా రద్దీ ప్రాంతంలోని రహదారిని విస్తరించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాల్సి ఉండగా, అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ఇదే రహదారిపై ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన కూడా చోటుచేసుకుంది. దీంతో రహదారి విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణపై స్థానికుల్లో ఆందోళన మరింత పెరిగింది. మరోవైపు రహదారి విస్తరణకు సంబంధించి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు అందలేదని ఈ ప్రాంతంలోని భవన యజమానులు, స్థానికులు



చెబుతున్నారు. అసలు రహదారి ఎంత మేరకు విస్తరిస్తారో అధికారులు ఇప్పటి వరకు మార్కింగ్ కూడా చేయకపోవడంతో కొత్తగా నిర్మాణాలు చేపట్టే వారి పరిస్థితి అయోమయంగా మారిందని వాపోతున్నారు. రోడ్డు విస్తరణ జరుగుతుందో లేదో స్పష్టత లేకపోవడంతో నిర్మాణాల విషయంలో నిర్ణయం తీసుకోలేకపోతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే రహదారి విస్తరణ హద్దులను స్పష్టంగా మార్కింగ్ చేసి, సంబంధిత వారికి నోటీసులు జారీ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అత్యంత రద్దీగా ఉండే నాగార్జున లాడ్జి సెంటర్ నుంచి విస్తరణ పనులను వేగవంతంగా ప్రారంభించి, పాఠశాలలు, కళాశాలల సమయాల్లో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ నా రాజకీయ ప్రస్థానానికి పునాది : శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 23

సస్పెన్షన్ ఎత్తివేత కాంగ్రెస్‌లో నా ప్రయాణం కొనసాగుతుంది! పదవులు శాశ్వతం కాదు... పార్టీ పట్ల నిబద్ధత శాశ్వతం! నా నిబద్ధతకు గుర్తింపు... నా రాజకీయ ప్రయాణంలో మరో ముఖ్యమైన ఘట్టం! తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) క్రమశిక్షణ చర్యల కమిటీ నా వివరణను పరిశీలించి, నాపై విధించిన సస్పెన్షన్‌ను అధికారికంగా ఎత్తివేయడం సంతోషకరమైన విషయం. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకత్వానికి, ముఖ్యంగా క్రమశిక్షణ చర్యల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి, వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్ అసంతుల కి మరియు డిసిసి నాయకత్వానికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. కాంగ్రెస్ పార్టీ నా రాజకీయ ప్రస్థానానికి పునాది. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, కార్యకర్తలను వీడకుండా ముందుకు సాగుతాను. నన్ను నమ్మి, నాకు అండగా నిలిచిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు. నా లక్ష్యం పదవులు కాదు. పార్టీ బలోపితం. నా బలం అధికారం కాదు... కాంగ్రెస్ కార్యకర్తల అభి మానం! నా ప్రయాణం వ్యక్తుల కోసం కాదు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు కోసం! పార్టీ క్రమశిక్షణను గౌరవిస్తూ, స్థానిక నాయకత్వంతో, జిల్లా కాంగ్రెస్ కమిటీతో సమన్వయంగా పనిచేస్తూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నా వంతు కృషి చేస్తాను.



జై కాంగ్రెస్! జై తెలంగాణ! శేరి సతీష్ రెడ్డి మాజీ అధ్యక్షులు, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ.

తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



తెహల్క న్యూస్ వలిగొండఅక్టోబర్ 24

మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కొండం శంకర య్య తండ్రి కొండయ్య కలిగిత వృత్తి రీత్యా జీవనం సాగించేవా డు తాటి చెట్లు ఎక్కడానికి వెళ్లి తాటిచెట్టు ఎకి పైభాగానికి వెళ్లిన అనంతరంలో కాలు జారడంతో పై భాగం నుండి కింద పడగా అ క్కడికక్కడే మృతి చెందినాడు. ఆ భూమి రైతు చేలోకి వెళ్లి చూ డగ శంకరయ్య గౌడ్ చూసి తాటి చెట్టు పై నుండి పడి మృతి చెంది నట్లు గమనించి ఆయన కుటుం బ సభ్యులకు సమాచారం అంద జేశారు. సమాచారం అందిన వెంటనే కుటుంబ సభ్యులు వుట్ట వుట్టిన అక్కడికి చేరుకొని వలి గొండ స్థానిక పోలీస్ స్టేషన్ అధి కారి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కి సమా చారం తెలియజేయగాఆయన వెంటనే స్పందించి గీత కార్మికు డు మృతి చెందిన స్థలాన్ని పరి శీలించారు. అనంతరం పంచనా మా నిర్వహించి కేసు నమోదు చేసి. పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు వారు తెలియ జేశారు.

దిష్టిబొమ్మ దగ్ధం



కోదాడ /నడిగూడెం: అక్టోబర్ 23 తెహెల్కా న్యూస్)

ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నడిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీను, ఆంజనేయులు, కిషోర్ ,మస్తాన్, లతీఫ్, తిరపయ్య ,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆర్కే హాస్పిటల్ పై వస్తున్న త ప్పుడు ప్రచారాన్నిఖండిస్తున్నాం

-శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజ్మెంట్

తెహెల్కా న్యూస్ భువనగిరి23-10-2026



గత 24 గంటలుగా సామాజిక మాధ్యమాల్లో శ్రీ ఆర్కే హాస్పిటల్ గురించి వివిధ రకాల ప్రచారాలు చేస్తూ,ప్రజల్లో అపోహలు సృష్టిం చే ప్రయత్నాలు జరుగుతున్నా యి.ఈ ప్రచారాన్ని తీవ్రంగాఖండి స్తున్నాం.శ్రీ ఆర్కే హాస్పిటల్ సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న ఏ ఒక్క విషయాన్ని కూడా నిర్ధా రణ లేకుండా నమ్మవద్దని ప్రజ లకు విజ్ఞప్తి చేస్తున్నాం. మా హాస్పిటల్ పై వస్తున్న ఆరోపణ లు,ప్రచారంలో ఉన్న అంశాలకు సంబంధించి వాస్త వాలను తెలు సుకున్న తర్వాతే స్పందించాలి. ఒక సంస్థపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం,అసత్య ప్రచారంతో ప్రజలను తప్పు దోవ పట్టించడం సమంజసం కాదు. హాస్పిటల్ పై ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే సంబంధిత వాస్తవాలను పరిశీలించి, బాధ్యతాయుతంగా వ్యవహా రించాలని కోరుతున్నాం. ప్రజలకు వైద్య సేవలు అందించే మా హాస్పిటల్ లక్ష్యం. అవాస్తవ ప్రచారం చేయకుండా,వాస్తవాల ను తెలుసు కొని సహకరించాలని ప్రతి ఒక్కరినీ విజ్ఞప్తి చేస్తున్నాం.

మధుయాష్కీ గౌడ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన జహంగీర్ బాబు గౌడ్

ఎల్బీనగర్,అక్టోబర్ 23, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



ఎల్.బి.నగర్ ఇంచార్జ్, ఏఐపిసి చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ని హయత్ నగర్ టీ నగర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎల్.బి.నగర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీమాజీ కార్యదర్శి జహంగీర్ బాబు గౌడ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందంటూ తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మధుయాష్కీ గౌడ్ కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలే శ్రేయస్కరం!

-తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం
-నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలి
-ఆధునిక సాగు పద్ధతులతో పెట్టుబడి తగ్గించుకోవచ్చు
-రైతులకు సూచనలు చేసిన కోదాడ ఏడిఏ ఎ ప్రశాంతి

కోదాడ ,అక్టోబర్ 23(తెహెల్కా న్యూస్)

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, భూగర్భ జలమట్టాలు పడిపోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రాబోయే యాసంగి సీజన్‌లో రైతులు పంటల ఎంపిక విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఏడిఏ పీ ప్రశాంతి సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలను సాగు చేయడం పై దృష్టి సారించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ, సాగు ఖర్చులు తగ్గించుకొని, పెట్టుబడికి తగిన ఆదాయం పొందేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. యాసంగిలో పెసర, మినుము, పొద్దుతిరుగుడు, వేరుశనగ, శనగ, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని కోరారు. అయితే ఏ వంట సాగు చేయాలనే నిర్ణయాన్ని నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్, స్థానిక వ్యవసాయ శాఖ సూచనలను బట్టి తీసుకోవాలని స్పష్టం చేశారు., పప్పుధాన్యాలతో ప్రయోజనాలు తక్కువ కాలంలో చేతికి వచ్చే పంటల్లో ముఖ్యమైనవని ప్రశాంతి తెలిపారు. సాధారణంగా ఎనభై నుంచి ఎనభై ఐదు రోజుల్లో పంట కోతకు వస్తుందని, అనుకూల పరిస్థితుల్లో ఎకరానికి మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. నువ్వుల లో పూత, కాయలు ఏర్పడే దశల్లో తగినంత తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. పెసర, మినుము పంటలు తక్కువ కాలపరిమితి కలిగి ఉండటంతో పాటు నేల సారాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని తెలిపారు. సాధారణంగా అరవై నుంచి ఎనభై ఐదు రోజుల్లో కోతకు వచ్చే ఈ పంటలకు పూత, కాయలు ఏర్పడే దశల్లో నీటి అవసరం ఉంటుందని చెప్పారు. పొద్దుతిరుగుడు సాగులో మొగ్గ, పూత, గింజ గట్టిపడే దశల్లో నీటి యాజమాన్యం కీలకమని వివరించారు.

-వేరుశనగ, శనగ సాగుపై దృష్టి

వేరుశనగ, శనగ పంటలను కూడా నేల, నీటి పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. వేరుశనగ సాధారణంగా నూట పది రోజుల్లో కోతకు వస్తాయని పేర్కొన్నారు. వేరుశనగలో పూత, ఊడలు దిగే దశ, కాయలు ఏర్పడే సమయంలో తేమ అందించడం అవసరమని చెప్పారు. శనగలో పూత, కాయలు కట్టే దశల్లో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జొన్న వంటి తృణధాన్యాలు కూడా ప్రత్యామ్నాయ పంటలుగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మొక్క జొన్న సాగును మాత్రం నీటి లభ్యత, పంటకు అవసర మయ్యే పెట్టుబడి, స్థానిక వాతావరణ పరిస్థితులను అంచనా వేసిన తర్వాతే చేపట్టాలని సూచించారు.

-ఆధునిక పద్ధతులతో నీటి ఆదా

నీటి కొరతను ఎదుర్కొనేందుకు రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. మొక్కజొన్న, జొన్న వంటి పంటల్లో జోడు సాళ్ల పద్ధతిని అనుసరించడం ద్వారా నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు. రెండు వరుసల మధ్య తగిన దూరం పాటిస్తూ, ప్రతి జంట వరుసల తర్వాత ఎక్కువ ఖాళీ స్థలం ఉంచే ఈ విధానం ద్వారా అంతర పంటల సాగుకు కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. నేల, పంటకు అనుగుణంగా పెసర, మినుము, నువ్వులను అంతర పంటలుగా సాగు చేసే అవకాశాలను పరిశీలించవచ్చని సూచించారు.వరి కోతల అనంతరం నేలలో తేమ ఉన్నప్పుడు, వరి సాగుకు బదులుగా అనువైన పంటలను దున్నకుండా నేరుగా విత్తే జీరో టిల్లేజ్ పద్ధతిని కూడా పరిశీలించవచ్చని తెలిపారు. ఈ విధానంతో దుక్కి దున్నే ఖర్చు తగ్గడంతో పాటు నేలలోని తేమను కొంతవరకు సంరక్షించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అయితే పంట ఎంపిక, విత్తే సమయం, విత్తనాల లభ్యత, నేల పరిస్థితులను బట్టి వ్యవసాయ శాఖ సలహా తీసుకోవాలని సూచించారు.

-విత్తన శుద్ధి సమగ్ర యాజమాన్యం ముఖ్యం

పప్పుధాన్యాల సాగులో విత్తే ముందు సిఫార్సు చేసిన రైజోబియం జీవ ఎరువుతో విత్తన శుద్ధి చేయడం ద్వారా మొక్కలకు నత్రజని అందుబాటులోకి రావడానికి తోడ్పడుతుందని తెలిపారు. వేరుశనగలో



ఊడలు దిగే దశలో వ్యవసాయ శాఖ సిఫార్సు మేరకు జిప్సం వినియోగించడం వల్ల కాయల అభివృద్ధికి మేలు జరుగుతుందని వివరించారు.మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు పంటను క్రమం తప్పకుండా పరిశీలించాలని, పురుగు ఉనికి గుర్తించిన వెంటనే స్థానిక వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తగిన నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. పొద్దుతిరుగుడులోనూ పూత దశలో పోషకాల నిర్వహణపై శ్రద్ధ వహించాలని సూచించారు. పురుగుమందులు, సూక్ష్మపోషకాలను సిఫార్సు చేసిన మోతాదులోనే ఉపయోగించాలని స్పష్టం చేశారు.

-నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని వ్యవసాయ అధికారి సూచించారు. పంటల కాలపరిమితి, ఆశించిన దిగుబడి, మార్కెట్ ధరలు, సాగు వ్యయాలను అంచనా వేసి నిర్ణయం తీసుకోవాలని ప్రశాంతి కోరారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యమివ్వడం, ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, అవసరమైన దశల్లోనే నీటిని వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు పంటల ఎంపికకు ముందు సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి, తమ ప్రాంతానికి అనువైన విత్తన రకాలు, సాగు విధానాలు, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులపై వివరాలు తెలుసుకోవాలని కోదాడ ఏ డి ఏ , పి ప్రశాంతి కోరారు..


బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,42,470 10gms
22 kt ₹ 1,30,600 10gms
SILVER ₹ 2,01,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

మైలార్ గూడెం గ్రామంలో పిఎ సిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



తెహెల్కా న్యూస్ భువనగిరి23-10-2026

యాదగిరిగుట్ట మండల మైలార్ గూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు పండిం చిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలుప్రక్రియను సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా సంబంధిత అధి కారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ దుర్గా మాత నిమజ్జనం



తెహెల్కా న్యూస్ భువనగిరి23-10-2026

భువనగిరి పట్టణంలోని మీనా నగర్లో గురువారం సాయంత్రం శ్రీ దుర్గా మాత నిమజ్జనం ఘనంగా జరిగింది. 28 వార్డు కౌన్సిలర్ సూ దగాని సరిత,వీర శివాజీ యూత్ అధ్యక్షులుసూదగాని రాజుఆధ్వ ర్యంలో జరిగిన నిమజ్జనం కార్య క్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మ న్ అవైస్ చిస్తీ,కౌన్సిలర్లు బుర్హా నుద్దీన్,బింగి నరేష్,చెన్న స్వాతి, నగేష్,చీమల రాజు,పీసీసీ కార్య దర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ పట్ట ణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిర ణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్న పురం బలరాం,మాజీ కౌన్సిలర్ ఉదరి సతీష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన వేలం పాటలో అమ్మ వారి ఖడ్గం 1 లక్ష 81 వేల రూపాయల ధర పలికి యాదాద్రి జిల్లాలోనే రికార్డు సృష్టించింది. ఈ ఖడ్గాన్ని ఎర్రగుంట తిరుమలేష్ పోటీ పడి దక్కించుకున్నారు.ఈ కార్యక్ర మంలో ప్రముఖ వైద్యులు యం పల్లి బుచ్చిరెడ్డి,నిశంగి ప్రసన్న క్రిష్ణ,వంశీ క్రిష్ణ,మీనా నగర్ పెద్ద లు బండారు బాలరాజు,ఎల్లేటి శివారెడ్డి,వీర శివాజీ యూత్ సభ్యులు పచ్చిమట్ల రాజు,బం డారు రఘు,పోత్నక్ సన్నీ,కుసు మ సాయితేజ,తంగేళ్లపల్లిమోహ న్,రంగ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం రంగారెడ్డి జిల్లా - అర్బన్ ఉపాధ్యక్షులుగా పారంద సాయి

-నాకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తాను.

ఎల్బీనగర్,అక్టోబర్ 23, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రంగా రెడ్డి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులుగా పారంద సాయి ని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు నియామక పత్రాన్ని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సాయిరాం గౌడ్ నియమకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పారంద సాయి మాట్లాడుతూ.. “నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు. నాకు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తాను. పార్టీ బలోపేతం కోసం, యువతను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షించేందుకు నిరంతరం కృషి చేస్తాను. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యువజన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తాను” అని అన్నారు.



ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణయ్య పీ.ఏ. సాయిబాబా జన్మదిన వేడుకలు

-సాయిబాబాకు శాలువాతో సన్మానం చేసి ఆశీర్వదించిన ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్ : అక్టోబర్ 23 తెహెల్కా న్యూస్;

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య వ్యక్తిగత (పీఏ) సాయిబాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య సాయిబాబాను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. సాయిబాబా ఎంతో ఓర్పు, సహనంతో తన విధులను నిర్వర్తిస్తూ, బీసీ సంక్షేమ సంఘం కార్యాలయానికి వచ్చే విద్యార్థులకు, సంఘం నాయకులకు, వివిధ సమస్యల పరిష్కారం కోసం తనను కలిసేందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా వింటూ, తన వంతు సహాయ సహకారాలు అందించడంలో సాయిబాబా ముందుంటారని ప్రశంసించారు. అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్న సాయి బాబా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా సన్మానించి, ఆశీర్వదించిన ఆర్. కృష్ణయ్యకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు, సభ్యులకు, విద్యార్థి నాయకులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం ద్వారా విద్యార్థులకు, బీసీ వర్గాల ప్రజలకు సేవలందించే అవకాశం లభించడం తనకు ఎంతో సంతృప్తి



నిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే నిబద్ధతతో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సభ్యులు అనంతయ్య, నీలం వెంకటేష్, పలువురు విద్యార్థి నాయకులు, సంఘం సభ్యులు పాల్గొని సాయిబాబాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వర్ణగిరిలో ఘనంగా రెండో రోజు పవిత్రోత్సవాలు-గజవాహనంపైన దర్శన మిచ్చిన స్వర్ణగీరీషుడు

-హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు.

తెహెల్కా న్యూస్ భువనగిరి23-10-2026

తెలంగాణ రాష్ట్రంలోని ప్రాము ఖ్య వైష్ణవపుణ్య క్షేత్రముగా విరా జిల్లుతున్న యాదాద్రి తిరుమల దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వ ర స్వామి దేవ స్థానంలో రెండో రోజు ఘనంగా ప్రారంభ మైన పవిత్రోత్సవాలు. పవిత్రోత్సవాల రెండో రోజు సందర్భంగా శ్రీ వేంక టేశ్వర స్వామి వారు గజవాహన ము పై కొలువు దీరి భక్తులకు దివ్య మంగళ రూపాన్ని దర్శన మిచ్చారు. గజవాహన సేవలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు గోవింద నామ స్మరణతో మానేపల్లి హిల్స్ స్వర్ణగిరి క్షేత్రా న్ని మార్మోగించారు.గజవాహనం పై విరాజిల్లిన శ్రీవారి దివ్యరూపం భక్తులకు కనుల పండువగా నిలి చి పొయింది.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు హనుమంత వాహ నం పైన ఆలయ మాడవీధులలో తిరుగుతూ భక్తులకు స్వామి వా రి దివ్య స్వరూపాన్ని ప్రసాదిం చారు.స్వామి వారి దివ్యమంగళ స్వరూపాన్ని చూసి భక్తులు ఆనంద పరవశులయ్యారు.



బేగంపేట దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న నిట్టు జగదీశ్వర్



తెహెల్కా రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 23ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

కందుకూరు మండలం బేగంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన దుర్గాదేవి శరన్నవరాత్రి వేడుకల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బి.ఆర్.ఎస్.వి అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ జపల పూజ హరిబాబు,ఉత్సవ నిర్వాహకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ జపల పూజ హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు,రైతులు సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు అమ్మవారి విగ్రహ దాత నిట్టు జగదీశ్వర్‌ను ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,బి.హరికృష్ణ,ఎం.మణికంఠ గౌడ్,ధని గౌడ్,ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల చౌరస్తాలో దూరపల్లి రమేష్ మాదిగ వర్ధంతి



హైదరాబాద్ తెహెల్కా న్యూస్:

బంజారాహిల్స్ రోడ్ నంబర్ 3, రోడ్ నంబర్ 5 మధ్య ఉన్న మహనీయుల చౌరస్తాలో దూరపల్లి రమేష్ మాదిగ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.జూబ్లీహిల్స్ ఎంఆర్పీఎస్ నాయకుడు, కో-ఇన్‌చార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలు, సామాజిక సంఘాల నాయకులు హాజరై నివాళులర్పించారు.ముఖ్య అతిథులుగా మాల మహానాడు నాయకులు చిన్నన్న, రామ్మూర్తి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మన్నె గోవర్ధన్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ బైండ్ల సీనన్న, వైస్ చైర్మన్ తాలూకా అన్న, చింతల్ బస్తి ఈ. నాగేష్, ఎంఆర్పీఎస్ ముషీరాబాద్ ఇన్‌చార్జ్ రామకృష్ణ, జూబ్లీహిల్స్ మహేందర్, మహేష్, రాములు, బోరబండ మహేందర్, బీజేపీ నాయకులు మన్యం వీరస్వామి, గణేష్, విశ్వనాథ్, మహేష్, నరేష్, బి. మహేందర్, దూరపల్లి రాజేష్, మాజీ ఎంఆర్పీఎస్ నాయకుడు అయోధ్య, కాంగ్రెస్ నాయకుడు ఇంద్రపల్లి రవి, దేవరకొండ బస్తి ముజ్జు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు దూరపల్లి రమేష్ మాదిగ సేవలను స్మరించుకుంటూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రామ్ లీలా కార్యక్రమం విజయవంతం సందర్భంగా కమిటీ తేనేటి విందు తో కలయిక

-ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన సాయినాథ్ రెడ్డి..



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 23

కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ లో దసరా రోజు జరిగిన రామ్ లీలా కార్యక్రమం విజయవంతంగా అయినందు సందర్భంగా తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎంతో శ్రద్ధగా ఈ కార్యక్రమాన్నికి కష్టపడి విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరిని ధన్యవాదాలు అని తెలియజేశారు పటోళ్ల సాయినాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, షేరీ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, జిఎల్ఎన్ రెడ్డి, తులసి రెడ్డి, గాలి రెడ్డి, ఆదిరెడ్డి, కోటేశ్వరరావు, ఎస్ ఎల్ ఎన్ రెడ్డి, రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌లో చిక్కుకుపోయిన భారతీయ కార్మికులు: భారతీయ వలస కార్మికుల హృదయవిదారక వాస్తవాలు -- ప్రభుత్వ మౌనంపై ఆవేదన









జగిత్యాల, తెహెల్కా న్యూస్ అక్టోబర్ 23

దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆకాశహర్మ్యాలు మెరుస్తున్నప్పటికీ, వాటి వెనుక భారత ప్రభుత్వం పట్టించుకోవడానికి ఇష్టపడటం లేదనిపించే ఒక చీకటి, బాధాకరమైన వాస్తవం దాగి ఉంది. వేలాది మంది భారతీయ వలస కార్మికులకు గల్ఫ్ కల ఒక సజీవ నరకంగా మారింది. గడువు ముగిసిన వీసాలు, భారీ జరిమానాలు, అన్యాయమైన ప్రయాణ నిషేధాల మధ్య వారు బందీలుగా మిగిలిపోతున్నారు. న్యూఢిల్లీ, హైదరాబాద్‌లలో రాజకీయ నాయకులు 'దొంగిలించిన ఓట్లు', 'దొంగిలించిన నోట్లు' అంటూ పెద్ద ఎత్తున చర్చలు సాగిస్తుండగా, విదేశాల్లో భారతీయ పౌరుల జీవితాలే బలవుతున్నాయి. ఇక్కడ ఉన్న విషాదకరమైన వ్యంగ్యం ఏమిటంటే.. ఒక వలస కార్మికుడు మరణిస్తే ప్రభుత్వం వెంటనే 5 లక్షల పరిహారం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటుంది. కానీ వారు బతికుండగానే విదేశాల్లో చిక్కుకుపోయి, తమను రక్షించాలని వేడుకుంటున్నప్పుడు మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందనే విమర్శలు వినిఎ స్తున్నాయి. రెండు కుటుంబాల కన్నీటి గాథ: మల్లయ్య కుటుంబం అనుభవిస్తున్న తీరని వేదన ఈ సంక్షోభంలోని విషాదాన్ని అనిల్ మల్లయ్య, ఆయన తండ్రి బుల్లి మల్లయ్యల కథ కంటే హృదయ విదారకంగా మరేదీ వివరించలేదేమో. గత ఐదేళ్లుగా అనిల్ దుబాయ్‌లో చిక్కుకుపోయాడు. అతను చేసిన నేరం ఏమిటి? ఏమీ లేదు. అతను గుర్తింపు దొంగతనానికి బాధితుడయ్యాడు. అతని పేరుతో నమోదైన ఒక సిమ్ కార్డును భారత్‌లో మరొక వ్యక్తి నేరానికి ఉపయోగించాడు. అనిల్‌కు ఎలాంటి సమాచారం లేకుండానే భారత్‌లో ఒక ఎఫ్ఐఆర్ నమోదైంది. దాని కారణంగా దుబాయ్‌లో అతనిపై ప్రయాణ నిషేధం విధించబడింది. ఆ నేరంతో ఎలాంటి సంబంధం లేకపోయినా, అనిల్ విదేశీ గడ్డపై ఖైదీలా మిగిలిపోయాడు. ఇదిలా ఉండగా, అబుదాబిలో నివసిస్తూ పనిచేస్తున్న అతని తండ్రి బుల్లి మల్లయ్య గత ఐదేళ్లుగా తన కుమారుడిని ఆదుకోవడానికి ఆర్థికంగా, మానసికంగా తీవ్ర భారాన్ని మోస్తున్నారు. ప్రయాణ నిషేధం కారణంగా, కేవలం కొన్ని గంటల ప్రయాణ దూరంలో ఉన్న ప్పటికీ తండ్రీకొడుకులు ఒకరినొకరు కలుసుకోలే కపోయారు.ఈ పరిస్థితి వారి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. కుమారుడి దుస్థితిని, అతనితో ఏర్పడిన దూరాన్ని తట్టుకోలేక బుల్లి మల్లయ్య తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన అబుదాబిలో కోమాలో ఉన్నారు.ఇదే సమయంలో భారత్‌లో ఉన్న కుటుంబానికి మరో విషాదం ఎదురైంది. కేవలం రెండు నెలల క్రితం సిరిసిల్ల జిల్లాలో అనిల్ నానమ్మ కన్నుమూశారు. తన మనవడు తిరిగి వస్తాడనే ఆశతో ఎదురుచూస్తూ ఆమె చివరి రోజులు గడిపారు.నేడు సిరిసిల్ల జిల్లాలోని సిర్ల వంచ గ్రామంలోని ఆ కుటుంబ ఇంట్లో అనిల్ తల్లి మాత్రమే మిగిలారు. ఆమె కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తన కుమారుడు, భర్తను తిరిగి ఇంటికి తీసుకువచ్చే అద్భుతం ఏదైనా జరుగుతు ందేమోనని, అంతా ఆలస్యం కాకముందే వారు తిరిగి వస్తారేమోనని ఆమె ఎదురుచూస్తున్నారు. గడువు ముగిసిన వీసాలు -- తప్పుడు కేసులు: అంతులేని విషవలయం అనిల్ కథ ఒక్కటే కాదు. ఇది వ్యవస్థలోని వైఫల్యానికి నిదర్శనమని సామాజిక కార్యకర్త, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా పేర్కొంటున్నారు. వేలాది మంది కార్మికులు ఇలాంటి ఉచ్చులో చిక్కుకుపోతున్నారని ఆయన తెలిపారు. కార్మికులు ఉపాధి వీసాలపై గల్ఫ్ దేశాలకు వెళ్తారు. అయితే, రెండు సంవత్సరాల తర్వాత వారి యజమాని వీసాను పునరుద్ధరించకపోతే, ఒక్కసారిగా వారు చట్టవిరుద్ధంగా నివసిస్తున్నవారిగా మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. రోజురోజుకూ ప్రభుత్వ జరిమానాలు పేరుకుపోతూ ఉంటాయి. దీంతో కార్మికులు పూర్తిగా నిస్సహాయ స్థితికి చేరుకుంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన శ్రవణ్ కథ కూడా మరో హృదయ విదారక ఉదాహరణ. మెరుగైన జీవితాన్ని పొందాలనే ఆశతో ఐదేళ్ల క్రితం ఆయన దుబాయ్‌కు వెళ్లారు. రెండేళ్ల తర్వాత ఆయన యజమాని వీసాను పునరుద్ధరించలేదు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా చిక్కుకుపోయిన శ్రవణ్‌పై దుబాయ్ పోలీసులు ప్రయాణ నిషేధం విధించారు.నేడు స్వదేశానికి తిరిగి రావాలంటే ఆయన సుమారు 7 లక్షల జరిమానా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అంత డబ్బు చెల్లించే స్థోమత లేకపోవడంతో గత ఐదేళ్లుగా ఆయన దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు.చివరకు ధైర్యం చేసి దుబాయ్ పోలీసులను సంప్రదించినప్పుడు, వారి ముందు హాజరుకావాలని ఆయనకు సూచించారు. అయితే, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకపోవడం, భయాందోళనలకు గురికావడం వల్ల ఆయన అక్కడికి వెళ్లలేకపోయారు.దీంతో ఆయన ఇప్పటికీ అక్కడే చిక్కుకుపోయి, తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. భారత్‌లో ఉన్న ఆయన తల్లి యెర్ర భారతి, తన కుమారుడి మానసిక ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్న తీరును ఫోన్‌లో వింటూ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు.17 ఏళ్ల నరకయాతన: ఉర్పుల కొమరయ్య కేసు వ్యవస్థ నిర్లక్ష్యానికి మరో ఉదాహరణ సౌదీ అరేబియాలో చిక్కుకుపోయిన పెద్దపల్లి మండలం రాంపల్లికి చెందిన ఉర్పుల కొమరయ్య కేసు. గత 17 సంవత్సరాలుగా ఆయన సౌదీ అరేబియాలో ప్రయాణ నిషేధం కారణంగా చిక్కుకుపోయారు. గత తొమ్మిదేళ్లుగా షేక్ చాంద్ పాషా ఈ సమస్య పరిష్కారం కోసం భారత రాయబార కార్యాలయానికి, సౌదీ అధికారులకు నిరంతరం లేఖలు రాస్తూ వస్తున్నారు. అయినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్‌కు, ప్రభుత్వానికి ప్రత్యక్ష సవాల్ విదేశాల్లో ఉన్న భారతీయులను రక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, షేక్ చాంద్ పాషా తెలంగాణకు చెందిన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలకు భావోద్వేగపూరిత విజ్ఞప్తి చేశారు. "ఇది ముఖ్యమంత్రి చేయాల్సిన విధినా? కాదు. ఇది ఎంపీల బాధ్యత. పార్లమెంట్‌లో మీరు దొంగిలించిన ఓట్లు, దొంగిలించిన నోట్ల గురించి వాదించుకుంటున్నారు. కానీ ఇక్కడ ప్రజలే దొంగిలించబడుతున్నట్లుగా పరిస్థితి తయారైంది. మన ప్రజలు విదేశాల్లో చిక్కుకుపోతున్నారు, మరణిస్తున్నారు, మానసికంగా కుంగిపోతున్నారు. మన సొంత పౌరులను కాపాడలేకపోతే ఎన్నికల్లో గెలిచి ప్రయో జనం ఏమిటి?" అని పాషా ప్రశ్నించారు. 2009లో మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్న సమయంలో ఈ సమస్యను లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వలస కార్మికుల రక్షణకు సంబంధించిన చట్టాల రూపకల్పనలో కూడా ఆయన పాత్ర పోషించారని పేర్కొన్నారు. అదేవిధంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కూడా ఇలాంటి బాధితుల సమస్యల పరిష్కారానికి చురుకుగా జోక్యం చేసుకున్నారని ఆయన గుర్తుచేశారు. "బీజేపీ ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వ శాఖ పూర్తిగా విఫలమయ్యాయి" అని పాషా వ్యాఖ్యానించారు. "నేను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు వినయపూర్వకంగా, అదే సమయంలో దృఢంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పార్లమెంట్‌లో ఈ సమస్యపై మీ గొంతు వినిపించడం మీ బాధ్యత. దయచేసి ఈ బాధిత కార్మికులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురండి. గల్ఫ్ బాధితులకు మీరు సహాయం చేయకపోతే ప్రజలు మిమ్మల్ని క్షమించరు. ఈ కుటుంబాల కన్నీళ్లను పట్టించుకోకపోతే రాజకీయాల్లో మీరు మనుగడ సాగించలేరు" అని ఆయన హెచ్చరించారు.

-తక్షణ చర్యలకు అత్యవసర విజ్ఞప్తి

షేక్ చాంద్ పాషా విదేశాంగ మంత్రిత్వ శాఖ, ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఎమిగ్రెంట్స్, అబుదాబి మరియు దుబాయ్‌లోని భారత రాయబార కార్యాలయాలు, తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయాలకు వివరణాత్మక విజ్ఞప్తులు, సంబంధిత పత్రాలను సమర్పించారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వందలాది మంది యువకులు విదేశాల్లో అక్రమ వలసదారులుగా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, మరికొందరు ఆత్మహత్య చేసుకునే అంచుల వరకు నెట్టబడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇక రాజకీయ క్రీడలకు సమయం ముగిసింది.అనిల్, శ్రవణ్, కొమరయ్య వంటి బాధితుల విషయంలో ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో జోక్యం చేసుకోవాలి. అన్యాయమైన జరిమానాలను రద్దు చేయడం లేదా తగ్గించడం, అన్యాయంగా విధించిన ప్రయాణ నిషేధాలను ఎత్తివేయడం, అత్యవసర ప్రయాణ పత్రాలను జారీ చేయడం వంటి చర్యలు చేపట్టాలి. విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులకు సహాయం అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. భారత ప్రభుత్వం ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి: పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రం మాత్రమే కాదు; అది తన పౌరులను రక్షిస్తామనే ప్రభుత్వ హామీ. కానీ ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాది మంది భారతీయులకు ఆ హామీ నెరవేరని వాగ్దానంగా మిగిలిపోయింది.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

సుమారు 87 మంది విద్యార్థుల ఉత్సాహ భరిత భాగస్వామ్యం

తెహెల్కా న్యూస్ భువనగిరి23-10-2026

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 సంద ర్భంగాజిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాద వ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,బిబి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమాన్ని బిబినగర్ ఎస్ హెచ్ఓ సూర్య నాయక్,ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బంది సమన్వ యంతో నిర్వహించారు. విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవ గాహన పెంపొంది ంచడం,మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను తెలి యజే యడం, సమాజంలో పోలీ సుల పాత్రతో పాటు పౌరుల బాధ్యతలను వివరిం చడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం.ఈ వ్యాసరచన పోటీలను రెండు అంశాలపై నిర్వహించారు.సైబర్ నేరాల నివారణలో పౌరు లు మరియు పోలీసుల పాత్ర.మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఎలా దూరం గా ఉండాలి.ఈ పోటీల్లో సుమారు 87 మంది విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొ ని,నిర్దేశించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేష న్ లింక్ ద్వారా తమ వ్యాసాల ను సమర్పించారు.విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం,సమాజంలో బాధ్యతా యుత పౌరులుగా ఎదగడం ఎం తో ముఖ్యమని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ను పెంపొ ందిస్తూ, సైబర్ నేరాల నివారణ,మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తోంది.



బిజినెస్

ఎస్‌బీఐ కస్టమర్ల డబ్బుకు ఢోకా లేదు
డేటా లీక్‌పై బ్యాంకు స్పష్టత



ఇటీవల జరిగిన సైబర్ ఘటనలో 3,897 మంది ఖాతాదారుల వివరాలు డార్క్ వెబ్‌లో బయటపడినప్పటికీ, వారి ఖాతాల్లోని నగదు, నిల్వలు సురక్షితంగానే ఉన్నాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) స్పష్టం చేసింది. ప్రభావితమైన ఖాతాదారులకు ఈమెయిల్ లేదా వాట్సాప్ ద్వారా వ్యక్తిగతంగా సమాచారం అందించినట్లు శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బ్యాంకు ప్రకటన విడుదల చేసింది. ఖాతాదారుల నగదు భద్రంగా ఉందని మరోసారి స్పష్టం చేసింది. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించింది. వన్ టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ), పిన్, పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించింది. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, ఈమెయిళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరింది.ఈ వారంలోనే ఎస్‌బీఐ తన ఖాతాదారుల సమాచారానికి సంబంధించిన డేటా లీక్ ఘటనను ధ్రువీకరించింది. డార్క్ వెబ్‌లో అందుబాటులో ఉన్న సుమారు 3.75 లక్షల రికార్డులను ప్రాథమికంగా పరిశీలించగా, వాటిలో 3,897 మంది ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు వివరాలు ఉన్నట్లు గుర్తించామని స్టాక్ ఎక్స్ఛేంజీకి ఇచ్చిన సమాచారం లో పేర్కొంది. థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్, డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, భారత కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్-ఇన్) నుంచి ఖాతాదారుల సమాచారం బయటపడి ఉండొచ్చన్న హెచ్చరికలు అందినట్లు బ్యాంకు తెలిపింది.

కార్లలో ఆటోమేటిక్ బ్రేకింగ్ తప్పనిసరి.. 2032 అక్టోబర్ నుంచి అమలుకు ప్రతిపాదనలు



రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. కార్లలో 'అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్' (ఏడీఏఎస్)లో భాగమైన 'ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్' (ఏఈబీఎస్)ను తప్పనిసరి చేయాలని భావిస్తోంది. 2032 అక్టోబర్ 1 నుంచి ఎం1 కేటగిరీకి చెందిన అన్ని కార్లలో ఈ వ్యవస్థ ఉండేలా నిబంధనలు తీసుకురావాలని రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. దీనికి సంబంధించి కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు-1989కు సవరణలతో ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై ప్రజలు తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను 30 రోజుల్లోగా తెలియజేయవచ్చు.

ఏఈబీఎస్ ఎలా పనిచేస్తుంది?

డ్రైవర్ ముందున్న ప్రమాదాన్ని గుర్తించి సకాలంలో బ్రేకులు వేయకపోతే ఏఈబీఎస్ వ్యవస్థ ఆటోమేటిక్‌గా బ్రేకులు వేస్తుంది. తద్వారా ప్రమాదాన్ని నివారించడం లేదా ఢీకొన్నప్పుడు జరిగే నష్ట తీవ్రతను తగ్గించడం దీని ఉద్దేశం. ముసాయిదా ప్రకారం.. 2028 అక్టోబర్ 1 నుంచి ఏఈబీఎస్‌తో వచ్చే ఎం1 కేటగిరీ కార్లు, ఎన్1 కేటగిరీ తేలికపాటి సరుకు రవాణా వాహనాలు ఏఐఎస్-185 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. 2030 అక్టోబర్ 1 నుంచి కొత్తగా తయారయ్యే ఎం1 కార్లలో ఈ వ్యవస్థ తప్పనిసరి కానుంది. 2032 అక్టోబర్ 1 నుంచి, ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న మోడళ్లతో సహా అన్ని ఎం1 కార్లకు ఈ నిబంధన వర్తించనుంది. ఎం1 కేటగిరీ కింద డ్రైవర్‌తో కలిపి గరిష్ఠంగా 8 మంది ప్రయాణికులు కూర్చునే సీట్లు ఉన్న వాహనాలు వస్తాయి. హ్యాచ్‌బ్యాక్ కార్లు, సెడాన్లు, ఎస్‌యూవీలు, ఎంయూవీలు వంటి సాధారణ ప్యాసింజర్ కార్లు ఈ కేటగిరీలో ఉంటాయి.

స్టీరింగ్, లేన్ కీపింగ్ వ్యవస్థలకూ నిబంధనలు

2027 అక్టోబర్ 1 నుంచి మోటారు వాహనాల్లో స్టీరింగ్ వ్యవస్థకు సంబంధించిన ప్రమాణాలను ఏఐఎస్-193 ప్రకారం అమలు చేయాలని ప్రతిపాదించారు. అయితే స్టీరింగ్ వీల్ లేని మోటార్‌సైకిళ్లు, దివ్యాంగుల కోసం రూపొందించిన వాహనాలు, మూడు చక్రాల వాహనాలకు మినహాయింపు ఇవ్వనున్నారు. ఆటోమేటిక్ కమాండ్ స్టీరింగ్ ఫంక్షనాలిటీస్ (ఏసీఎస్ఎఫ్) ఉన్న ఎం1 కార్లు కూడా సంబంధిత ప్రమాణాలను పాటించాలి. ఎమర్జెన్సీ లేన్ కీపింగ్ సిస్టమ్ (ఈఎల్‌కేఎస్) ఉన్న వాహనాలకు ఏఐఎస్-191 (పార్ట్ 1) ప్రమాణాలు వర్తిస్తాయి. 2029 అక్టోబర్ 1 నుంచి రవాణా వాహనాలుగా నమోదయ్యే ఎం1 కార్లలో ఏసీఎస్ఎఫ్, ఈఎల్‌కేఎస్ వ్యవస్థలను తప్పనిసరి చేయాలని ప్రతిపాదించారు. డ్రైవర్ నిద్రమత్తు, అప్రమత్తతను గుర్తించి హెచ్చరించే వ్యవస్థలనూ వీటిలో ప్రవేశపెట్టే ప్రతిపాదన ఉంది.

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ సంచలనం.. కోటి దరఖాస్తులతో ప్రపంచ రికార్డ్!



భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచిన జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ, సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. కోటికి పైగా దరఖాస్తులు అందుకున్న ప్రపంచంలోనే తొలి ఐపీఓగా ఇది చరిత్ర సృష్టించింది. శుక్రవారం (అక్టోబర్ 23) బిడ్డింగ్ గడువు ముగిసే సమయానికి, అన్ని విభాగాల ఇన్వెస్టర్ల నుంచి అపూర్వ స్పందన లభించింది.దేశ చరిత్రలోనే భారీ ఐపీఓగా పేరొందిన ఈ రూ. 30,213 కోట్ల ఇష్యూ కోసం ఇన్వెస్టర్లు పోటెత్తారు. అక్టోబర్ 21న ప్రారంభమైన ఈ ఇష్యూ, కేవలం 100 నిమిషాల్లోనే పూర్తిస్థాయిలో సబ్‌స్క్రయిబ్ కావడం విశేషం. ముగింపు రోజు మధ్యాహ్నానికే దరఖాస్తుల సంఖ్య కోటి మార్కును దాటింది. గతంలో వారీ ఎనర్జీస్ పేరిట ఉన్న సుమారు 97 లక్షల దరఖాస్తుల రికార్డును జియో సునాయాసంగా అధిగమించింది. శుక్రవారం సాయంత్రానికి మొత్తం దరఖాస్తుల సంఖ్య కోటిని మించిపోయింది. అందుబాటులో ఉన్న షేర్ల కంటే ఆరు రెట్లకు పైగా డిమాండ్ నమోదైంది.ఈ పబ్లిక్ ఇష్యూ ప్రారంభానికి ముందే, యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ. 8,110 కోట్లు సమీకరించింది. ఈ విభాగానికి ఏకంగా 30 రెట్లకు పైగా డిమాండ్ లభించింది. అంటే, దాదాపు రూ. 2.5 లక్షల కోట్ల విలువైన బిడ్లు దాఖలయ్యాయి. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, బ్లాక్‌రాక్, ఫిడిలిటీ వంటి అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టాయి. పబ్లిక్ ఇష్యూలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ) కోటా 14 నుంచి 20 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 9 నుంచి 11 రెట్లు, రిటైల్ విభాగం సుమారు 2 రెట్లు సబ్‌స్క్రయిబ్ అయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉద్యోగులు, వాటాదారుల కోటాలు కోసం కేటాయించిన కోటాలు కూడా పూర్తిస్థాయిలో భర్తీ అయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్, ఆకాష్ అంబానీ సారథ్యంలో కొనసాగుతోంది.

ఇషాన్ కిషన్ కు గాయం.. టీమిండియాలోకి యువ వికెట్ కీపర్ ఎంట్రీ



న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న భారత క్రికెట్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్ గాయం కారణంగా కివీస్‌తో జరగనున్న రెండో టీ20 మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ వికెట్ కీపర్ కుమార్ కుశాగ్రను జట్టులోకి తీసుకున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన తొలి టీ20లో ఇషాన్ కిషన్ కుడివైపు తొడ కండరాల గాయానికి (లో-గ్రేడ్ రైట్ అడక్టర్ స్ట్రెయిన్) గురయ్యాడు. ప్రస్తుతం బీసీసీఐ వైద్య బృందం అతని పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని బోర్డు కార్యదర్శి దేవాజిత్ సైకియా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇండియా-ఎ జట్టుతో కలిసి క్రైస్ట్‌చర్చ్‌లోనే ఉన్న కుమార్ కుశాగ్ర, నేరుగా భారత సీనియర్ జట్టుతో కలవనున్నాడు.తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడంపై వచ్చిన ఊహాగానాలపై భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టత ఇచ్చాడు. "ఇషాన్‌కు గజ్జల్లో గాయం కారణంగానే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పు చేయాల్సి వచ్చింది" అని విలేకరులకు తెలిపాడు.ఇషాన్ కిషన్ గైర్హాజరీతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కే అవకా శాలు కనిపిస్తున్నాయి. "ఇషాన్ పూర్తిగా కోలుకోకపోతే, అతని స్థానంలో ఆడేందుకు వైభవ్ సూర్య వంశీ బలమైన పోటీదారుడు" అని కోటక్ సూచనా ప్రాయంగా వెల్లడించాడు. తొలి టీ20లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది.రెండో టీ20 కోసం భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్).

300వ టీ20 మైలురాయిపై భారత్ గురి.. సూర్యవంశీ రీఎంట్రీపై ఉత్కంఠ!



టీ20 ప్రపంచ ఛాంపియన్ భారత్ మరో రికార్డు ముంగిట నిలిచింది. న్యూజిలాండ్‌తో జరిగే రెండో టీ20లో బరిలోకి దిగడం ద్వారా టీమిండియా 300 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడిన రెండో జట్టుగా చరిత్ర సృష్టించనుంది. మరోవైపు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తిరిగి తుది జట్టులోకి వస్తాడా? అన్నది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1-0తో ఆధిక్యంలో ఉన్న భారత్.. రెండో మ్యాచ్‌లోనూ గెలిచి ఆధిక్యాన్ని రెట్టి ంపు చేయాలని చూస్తోంది. తొలి టీ20లో ఇదే హాగ్లీ ఓవల్ మైదానంలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలిచిన భారత జట్టు ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగనుంది.

-సూర్యవంశీకి అవకాశం దక్కేనా?

తొలి మ్యాచ్‌లో పరుగుల వరద పారించిన భారత జట్టులో బ్యాటర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, శ్రేయస్ అయ్యర్, నమన్ ధీర్ కీలక పాత్ర పోషి ంచారు. న్యూజిలాండ్ నిర్దేశించిన 226 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్ టీ20ల్లో తన అత్యధిక విజయవంతమైన ఛేదనను నమోదు చేసింది. అయితే రెండో మ్యాచ్‌కు ముందు వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ గాయంతో దూరమయ్యాడు. కుడి తొడ కండరానికి స్వల్ప గాయం కావడంతో అతడు ఈ మ్యాచ్ ఆడటం లేదు. దీంతో వైభవ్ సూర్యవంశీకి తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు పెరిగాయి. అతడికి అవకాశం ఇస్తే అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించే వీలుంది. అప్పుడు సంజూ శాంసన్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవ కాశం ఉంటుంది. అయితే తుది జట్టు కూర్పుపై భారత జట్టు యాజమాన్యం ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

-అదే పిచ్.. బౌలర్లకు సవాలే!

తొలి టీ20లో రెండు జట్లూ కలిసి భారీగా పరుగులు సాధించడంతో మరోసారి బ్యాటర్ల ఆధిపత్యం కనిపి స్తుందా? అన్న చర్చ సాగుతోంది. అదే మైదానం, అదే పిచ్‌పై మ్యాచ్ జరగనుండటంతో పరిస్థితులు బ్యాటర్లకు అనుకూలించే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే ఒక మ్యాచ్ జరగడంతో పిచ్‌పై అరిగిపో యిన భాగాలు బౌలర్లకు కొంత సహకరిం చవచ్చని తెలుస్తోంది. తొలి మ్యాచ్‌లో భారీ స్కోరు చేసిన న్యూజిలాండ్.. చివరి వరకు పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయింది. ఈసారి బౌలింగ్‌లో మెరు గుపడి, భారత బ్యాటర్ల దూకుడును అడ్డుకోవాలని కివీస్ భావిస్తోంది. వరుసగా రెండో ఓటమి ఎదురైతే ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తిరిగి పుంజుకోవడం ఆ జట్టుకు కష్టమవుతుంది. ముఖ్యంగా భారత టాప్ ఆర్డర్‌ను త్వరగా కట్టడి చేయడం న్యూజిలాండ్‌కు కీలకం కానుంది.

స్పోర్ట్స్

ఫిట్‌నెస్ సాధిస్తే తీసుకుంటామన్నారు.. తర్వాత ఫోన్ ఎత్తలేదు- మెసేజ్‌కు రిప్లై ఇవ్వలేదు: కోహ్లీపై అమిత్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు



టీమిండియాలోకి తిరిగి వస్తావంటూ విరాట్ కోహ్లీ హామీ ఇచ్చాడని, పూర్తిగా ఫిట్‌నెస్ సాధించిన తర్వాత తన ఫోన్లు, సందేశాలకు మాత్రం స్పందించలేదని భారత మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా వెల్లడించాడు. అప్పటి కోచ్ అనిల్ కుంబ్లే కూడా గాయం నుంచి కోలుకున్నాక జట్టులోకి తిరిగి వస్తావని భరోసా ఇచ్చాడని చెప్పాడు. అయితే, ఆ హామీలు ఆచరణలోకి రాలేదని పేర్కొన్నాడు. ఆకాశ్ చోప్రాతో కలిసి 'బైట్ అండ్ బోల్' పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మిశ్రా ఈ విషయాలను వెల్లడించాడు. 2017లో బెంగళూరులో ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో గాయపడటం తన అంతర్జాతీయ కెరీర్‌పై ప్రభావం చూపిందని చెప్పాడు. అదే భారత్ తరఫున తనకు చివరి అంతర్జాతీయ మ్యాచ్ అయిందని తెలిపాడు. ఆ మ్యాచ్‌లో కాలికి గాయమైన తర్వాత అప్పటి కోచ్ అనిల్ కుంబ్లేతో మాట్లాడినట్లు మిశ్రా చెప్పాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాత జట్టులోకి తిరిగి వస్తావని కుంబ్లే భరోసా ఇచ్చాడని గుర్తుచేసుకున్నాడు. ఆ తర్వాత కెప్టెన్‌గా ఉన్న విరాట్ కోహ్లీని కూడా సంప్రదించినట్లు తెలిపాడు. ఏం చేయాలని అడిగితే.. పూర్తిగా ఫిట్‌నెస్ సాధించి సిద్ధంగా ఉంటే జట్టులోకి వస్తావని కోహ్లీ చెప్పినట్లు మిశ్రా వెల్లడించాడు.

లవ్యూ.. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా గోపీచంద్ భావోద్వేగ సందేశం





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విషెస్ చెబుతున్నారు. అయితే, తన ఆత్మీయ స్నేహితుడైన హీరో గోపీచంద్ చెప్పిన శుభాకాంక్షలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ప్రభాస్‌పై తనకున్న ప్రేమను, వారి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ గోపీచంద్ పెట్టిన ఎమోషనల్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.“హ్యాపీ బర్త్‌డే నా ప్రభాస్. జీవితం నిన్ను ఎంత దూరం తీసుకెళ్లినా, నీ వ్యక్తిత్వమే నీకు అతిపెద్ద బలం. నువ్వు ఇంత ఉన్నత స్థాయికి చేరినా, నీ అద్భుతమైన వ్యక్తిత్వాన్ని నిలుపుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉంది. నీకు మరిన్ని విజయాలు, మంచి ఆరోగ్యం, అనంతమైన సంతోషం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. లవ్ యూ” అంటూ గోపీచంద్ తన పోస్టులో పేర్కొన్నారు. టాలీవుడ్‌లో ప్రభాస్, గోపీచంద్‌లది విడదీయరాని స్నేహబంధం అని అందరికీ తెలిసిందే. వీరిద్దరి స్నేహం ‘వర్షం’ సినిమా సెట్‌లో మొదలైంది. 2004లో వచ్చిన ఈ బ్లాక్‌బస్టర్ చిత్రంలో ప్రభాస్ హీరోగా నటించగా, గోపీచంద్ ప్రతినాయకుడి పాత్రలో అద్భుతంగా మెప్పించారు. తెరపై బద్ధ శత్రువులుగా కనిపించినా, ఆ సినిమా నుంచే నిజ జీవితంలో మంచి స్నేహితులుగా మారారు. అప్పటి నుంచి నేటి వరకు వీరి స్నేహం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. ఒకరి విజయాలను మరొకరు అభినందిం చుకుంటూ తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నారు.

ఖలిస్థాన్ పేరుతో బెదిరింపులు.. అమితాబ్ బచ్చన్, దిల్జిత్‌లే టార్గెట్.. ముంబైలో తీవ్ర కలకలం

బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, ప్రముఖ గాయకుడు, నటుడు దిల్జిత్ దొసాంజ్‌లను లక్ష్యంగా చేసుకుని వచ్చిన ఓ బెదిరింపు ఈమెయిల్ ముంబైలో తీవ్ర కలకలం రేపింది. అమితాబ్ నివాసంపై గ్రెనేడ్ దాడికి, దిల్జిత్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామంటూ ఆగంతకులు హెచ్చరించడంతో ముంబై పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు.‘బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్’ (బీఎంసీ) కార్యాలయంతో పాటు ముంబై మేయర్ రీతూ తవ్డే కార్యాల యానికి ఈ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. స్మిత్ జాన్సన్ అనే పేరుతో పంపిన ఈ మెయిల్‌కు ఖలిస్థాన్ అనే పదాన్ని సబ్జెక్టుగా పెట్టారు. ఇందులో జుహూలోని అమితాబ్ బచ్చన్ నివాసం ‘జల్సా’పై గ్రెనేడ్లతో దాడి చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా నవంబర్ 27న మహాలక్ష్మి రేస్‌కోర్స్‌లో జరగనున్న దిల్జిత్ సంగీత కచేరీలో ఆత్మాహుతి దాడికి పాల్పడతామని హెచ్చరించారు. ఈ రెండు ప్రదేశాలతో పాటు కొన్ని పాఠశాలలు, మేయర్ కార్యాలయాన్ని కూడా టార్గెట్ చేస్తామని ఆ మెయిల్‌లో ఉంది. ఈమెయిల్ అందుకున్న వెంటనే అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ బృందాలు అమితాబ్ నివాసం వద్ద, కచేరీ జరగాల్సిన ప్రదేశంలో విస్తృతంగా తనిఖీలు చేప ట్టాయి. అయితే, తనిఖీల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లభించ లేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీనిని తీవ్రంగా పరిగణించిన పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇటీవల అక్టోబర్ 30న ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగాల్సిన దిల్జిత్ కచేరీకి భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించిన విషయం తెలి సిందే. ఆ ఘటన జరిగిన కొద్ది రోజులకే ముంబైలో ఇలాంటి బెదిరింపు రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? దీని వెనుక ఉన్నది ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇది నిజమైన బెదిరింపా? లేక ఆకతాయిల చర్యా? అనే విషయాన్ని తేల్చే పనిలో నిమగ్నమయ్యారు.



‘418’ – మూవీ రివ్యూ!

చైత్ర జె ఆచార్ .. ఓటీటీ ప్రేక్షకులకు ఈ పేరు సుపరిచితమే. నటిగా ఆమెకి మంచి పేరు ఉంది. ఆమె ప్రధానమైన పాత్రను పోషించిన సినిమానే ‘418’. హారర్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సినిమా ఇది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాకి సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. మైత్రీ మూవీ మేకర్స్ వారు ఈ సినిమాను విడుదల చేయడం మరో విశేషం. కీర్తన్ నాదగౌడ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. అది ఊరికి దూరంగా .. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఒక మెడికల్ కాలేజీ. దాదాపు 15 ఏళ్లుగా మూతబడి ఉన్న ఆ కాలేజ్ ను ఆ ఏడాదే తిరిగి ఓపెన్ చేస్తారు. ఆ కాలేజ్ కి సంబంధించిన బాయ్స్ హాస్టల్ నాలుగు అంతస్తులను కలిగి ఉంటుంది. నాలుగో అంతస్తుకి చెందిన రూమ్ నెంబర్ 418 వైపు వెళ్లొద్దని వార్డెన్ అందరినీ హెచ్చరిస్తూ ఉంటాడు. ఆ మెడికల్ కాలేజ్ లోనే చేరతాడు వివేక్ (సూర్య రాజ్). ఎన్నో రకాల జాగ్రత్తలు చెప్పిమరీ పేరెంట్స్ అతనిని ఆ కాలేజ్ లో జాయిన్ చేసి వెళతారు. సాధారణంగా హాస్టల్ బిల్డింగ్స్ లోకి మందు .. సిగరెట్టు వంటివి తీసుకురాకూడదనే నిబంధనలు కనిపిస్తూ ఉంటాయి. ఈ హాస్టల్లో మాత్రం అమ్మాయిలను ఎలాంటి పరిస్థితులలో తీసుకురాకూడదనే ఒక నిబంధన ఉంటుంది. అమ్మాయిలను ఆ హాస్టల్ గేటు దాటి లోపలి రాకూడదని చెప్పడానికీ .. 418 రూమ్ వైపుకు వెళ్లకూడదనే హెచ్చరించడానికి వెనుక ఏదో బలమైన కారణం ఉందని వివేక్ భావిస్తాడు. ఆ రూమ్ లో ఏదో జరిగిందనే అనుమానం అతనిలో పెరుగుతూ పోతుంది.ఆ రూమ్ పై దృష్టి పెట్టిన దగ్గర నుంచి వివేక్ కి భయంకరమైన అనుభవాలు ఎదురవుతూ ఉంటాయి. దాంతో అతను ఆ రూమ్ కి దూరంగా ఉంటూ, రహస్యంగా పరిశోధన చేయడం మొదలుపెడతాడు. ‘దేవిక’ అనే ప్రేతాత్మ ఆ రూమ్ లో ఉందనీ .. ఆ రూమ్ లోకి అడుగుపెట్టినవారిని అది బలి తీసుకుంటుందని వివేక్ తెలుసుకుంటాడు. అదే సమయంలో తన ఫ్రెండ్స్ తో ఛాలెంజ్ చేసి, బాయ్స్ హాస్టల్ లోకి అడుగుపెడుతుంది సాయేషా (ప్రీతీ పగడాల). అప్పుడు ఏం జరుగుతుంది? దేవిక ఎవరు? ఆమె నేపథ్యం ఏమిటి? ఎందుకు ఆమె ప్రేతాత్మగా మారింది? అనేది మిగతా కథ.హారర్ కథలలో ఒక లక్షణం కనిపిస్తూ ఉంటుంది. అవి ఒక పాడుబడిన బంగ్లాకి .. తోట బంగళాకి పరిమితమవుతూ ఉంటాయి. ఒక రకంగా దీనికి కారణం బడ్జెట్ అనే అనుకోవలసి ఉంటుంది. పాత్రలు ఆ బంగళాను వెతుక్కుంటూ వెళతాయే తప్ప, ఆ బంగాళా గేటు దాటి మాత్రం కథ బయటికి రాదు. ప్రేతాత్మలు ఎంత శక్తిమంతమైనప్పటికీ, ఆ శక్తులు ఆ నాలుగు గోడల మధ్యన మాత్రమే పనిచేస్తూ ఉంటాయి. అదే పద్ధతిని అనుసరిస్తూ వచ్చిన సినిమానే ‘418’. దెయ్యం సినిమాలకు వెళుతున్న ప్రేక్షకులకు .. ఆ సినిమాలో దెయ్యం ఉంటుందనే విషయం ముందుగానే తెలుసు. అయితే ఆ దెయ్యం అక్కడ ఎందుకు ఉంది? దెయ్యంలా ఎందుకు మారింది? అనేదే ఆడియన్స్ లో కుతూహలాన్ని రేకెత్తించే అంశాలుగా కనిపిస్తాయి. ఆ విషయాలను కనుక్కోవడానికి వివేక్ చేసే ప్రయత్నాలతో ఈ సినిమా ఫస్టాఫ్ నడుస్తుంది. దేవిక జీవితం ఎలాంటిది? ఆమె ఏ కారణంగా చనిపోయి ప్రేతాత్మగా మారింది? అనేది సెకండాఫ్ లో తెలుస్తుంది. తల్లిదండ్రులు గారంగా పెంచడం వలన సహజంగానే వివేక్ పిరికివాడిగా తయారవుతాడు. కొత్త ప్రదేశాలు అతనికి అనేక రకాల అనుమానాలు సందేహాలు కలిగిస్తూ ఉంటాయి. అందునా ఆ కాలేజ్ హాస్టల్ గురించిన మాటలు అతన్ని మరింతగా భయపడుతూ ఉంటాయి. అలాంటివాడు నేరుగా వచ్చి, ప్రేతాత్మ ఉన్న రూమ్ పక్కనే దిగడం ఆడియన్స్ లో ఆసక్తిని రేపుతోంది. ‘ఇక ఇక్కడి నుంచి మొదలవుతుంది అసలు కథ’ అన్నట్టుగా ఆడియన్స్ ప్రిపేర్ అవుతారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com